ఏయూ వీసీతో స్టూడెంట్స్ సొసైటీ ప్రతినిధి భేటీ

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ జి.పి రాజశేఖర్ ను స్టూడెంట్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూడి కిరణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించి ఏయూ గా ఉపకులపతిగా నియమితుల అవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ తో పలు విద్యా సంబంధమైన విషయాలు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ చర్చించారు. ఆంధ్ర యూనివర్సిటీ మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు

ఏపీ సిఐఐ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ సిఐఐ నేతృత్వంలో జరిగిన సమావేశంలో కొత్త కమిటీ ఏర్పాటైంది . స్టేట్ కౌన్సిల్ ఆఫ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) 2025-26 సంవత్సరానికి కొత్త ఆఫీస్ బేరర్లను ఎన్నుకుంది. ఫ్లుయింట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సిఈఓ మురళీ కృష్ణ గన్నమణి 2025-26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి మురళీ కృష్ణ నుండి బాధ్యతలు స్వీకరించారు. అపెక్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ .నరేంద్ర కుమార్ ఆంధ్రప్రదేశ్‌కి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.వార్షిక సమావేశానికి అనుగుణంగా, సిఐఐ ఆంధ్రప్రదేశ్ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047పై ప్యానెల్ చర్చను నిర్వహించింది.జాయింట్ సెక్రటరీ పిఎస్ గంగాధర్, కౌన్సిల్ చైర్మన్ , జెట్‌లైన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ నవానీ మాట్లాడుతూ, ముఖ్యంగా యువకుల శక్తి మరియు ఆవిష్కరణలు , అనేక రంగాలలోని ఆవిష్కరణల వల్ల వివిధ రంగాలలో పురోగతికి దారితీస్తుందని ఎంట్రప్రెన్యూర్‌షిప్‌లో పురోగతి సాధిస్తోందని అన్నారు. మీడియా, క్రీడలు, కళలు సంస్కృతి వంటి మృదువైన శక్తుల వినియోగం ప్రపంచ అవగాహనలను రూపొందించడంలో మరియు జాతీయ ప్రయోజనాలను ప్రోత్సహించడంలో సమర్థవంతమైన సాధనంగా నిరూపించబడిందన్నారు. సిఎస్ ఆర్ ప్రవీణా యజ్ఞంభట్, సురేష్ రాయుడు చిట్టూరి, రియర్ అడ్మిరల్ ఆర్ ఎస్ .ధలివాల్, వార్షిక సమావేశంలో సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ 2024 అవార్డుల ప్రదానోత్సవం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్, 59 కంపెనీలకు అవార్డులు అందించారు.

మీటర్ లీడర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విశాఖ: రాష్ట్రంలోని మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని విద్యుత్ డిస్కంలో పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్‌జె అచ్యుతరావు డిమాండ్ చేశారు. ఈపీడీసీఎల్ విశాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద ఏపీ విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం (ఏఐటీయుసీ) ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగుల సమస్యను పరిష్కరించకపోగా ఉన్న ఉద్యోగులను రోడ్డునపడేసి సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ ఉద్యోగులు నిరుద్యోగులు కావడమే కాక రాష్ట్రంలో ఉన్న వినియోగదారులపై సింగిల్ ఫేస్ మీటర్ రూ. 13,500 త్రీఫేస్ మీటర్ కు రూ.32వేలు వాయిదా పద్ధతిలో వసూలు చేయడానికి నిర్ణయించారని అన్నారు. ఒకవేళ మీటర్ కాలిపోయినా లేక ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాల దెబ్బతిన్నా మరోసారి వినియోగదారు వద్ద సింగిల్ ఫేస్ మీటర్ కి రూ.6వేలు, త్రీఫేస్ మీటర్ కి రూ. 13 వేలు వసూలు చేయడానికి నిర్ణయించారని తెలిపారు. వైరింగ్ లో లోపాలు ఉంటే స్మార్ట్ మీటర్లు అధిక రీడింగ్ ను చూపిస్తున్నాయని, వినియోగదారులను దోచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ మీటర్లు తీసుకొస్తోందని, వీటిని వ్యతిరేకించాలని అన్నారు. ఎస్క్రో అకౌంటు ద్వారా మీటర్ రీడర్స్ కు జీతాలు చెల్లించాలని రాష్ట్ర స్థాయి అధికారులు ఉత్తర్వులు జారీ చేసినా దిగువస్థాయి అధికారులు దాన్ని అమలు చేయడంలేదన్నారు. వెంటనే ఆ జీవోను అమలు చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి, విశాఖ జిల్లా కార్యదర్శి క్రాంతి, నాయకులు టి. గణేష్, ఎస్. ముత్యాలరావు, బి.సురేష్, బి.పోలిరెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి మండలంలో పోషణ పదాయి బి ఫస్ట్ ఫేస్ శిక్షణ తరగతులు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసులో గురువారం ప్రారంభమైనాయి. ఈ నెల 22 వరకు మూడు రోజులు పాటు జరిగే కార్యమంలో ఆదర్శిలా అనగా 3నుంచి 6 సంవత్సరాల పిల్లలు లో సమగ్ర అభివృద్ధిని సాధించడం ,నవ చేతన అనగా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి మూడు సంవత్సరాల పిల్లలు వరకు వాళ్ళ సమగ్ర అభివృద్ధి సాధించాలి అంటే ఏంచేయాలి ఏ డెవలప్మెంట్ ఏ అభివృద్ధికి ఉపయోగ పడుతుంది అనే అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వను న్నారు. అలాగే మరికొన్ని అంశాల పైన అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మండల సూపర్వైజర్స్ వి.గీతాలక్ష్మి, డి.మానస, ఎం.లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో వేదపండితుల వేదమం త్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి కె.సుబ్బా రావు, ప్రధాన అర్చకులు అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆదేశాల మేరకు పర్యవేక్షణాధికారి ప్రసాద్ పర్యవేక్షణలో అర్చక స్వాములు వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపము లో వేదికపై అధిష్టింపజేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన ఆర్జిత సేవలు నేత్రపర్వంగా జరిగాయి. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవింద రాజ స్వామిని మండపంలో అధిష్టింప జేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరా త్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బీసీ కులాల అభివృద్ధికి కృషి : దాసరి శ్రీనివాస్

విశాలాంధ్ర-కొమ్మాది: రాష్ట్ర చేనేత కుల కార్పొరేషన్ అయినా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా దాసరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. విజయవాడ గొల్లపూడి బీసీ కార్పొరేషన్ భవనం నందు కార్పొరేషన్ చైర్మన్ అబద్ధం మేనేజింగ్ డైరెక్టర్ ఇతర అధికారులు స్టేట్ బోర్డ్ డైరెక్టర్స్ అందరి సమక్షంలో పూర్తి బాధ్యతలు దాసరి శ్రీనివాసరావు స్వీకరించడం జరిగింది. అనంతరం మొదటి సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ అలాగే బీసీ కులాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను బీసీ కార్పొరేషన్ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, లోకేష్ బాబుకి, మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు, గంటా శ్రీనివాసరావు కి, ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే పంచకర్ల చొరవతో నరవ-సబ్బవరం రోడ్డుకు మరమ్మతు పనులు

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చొరవతో పెందుర్తి మండలం నరవ నుండి సబ్బవరం మండల కేంద్రానికి రోడ్డు మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయి. చాలా కాలంగా ఆ రోడ్డును పట్టించుకోకపోవడంతో రోడ్డు శిథిలమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అలాగే తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండేవి. దీంతో రోడ్డు పరిస్థితిని సర్పంచ్ మడక అప్పలరాజు, స్థానిక జనసేన నాయకులు గల్లా శ్రీనివాసరావు, బంగారు రాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రమేష్ బాబు వెంటనే మూడు లక్షల నిధులు మంజూరు చేయించి మరమ్మతు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ ఇంజనీరింగ్ అధికారులు ఆగమేఘాల మీద పనులు ప్రారంభించి చురుగ్గా సాగిస్తున్నారు. గురువారం ఉదయం జనసేన నాయకులు గల్లా శ్రీనివాసరావు బంగార్రాజు తదితరులు రోడ్డు పనులను పరిశీలించి నాణ్యతగా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రోడ్డుకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

సింహాద్రి నాధుని దర్శించుకున్న ఏపీ టిడ్కో చైర్మన్

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారినీ ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ దర్శించుకున్నారు వీరికి ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్ స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరితో సీనియర్ సహాయకులు సూర్యనారాయణ ప్రొటోకాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విశాఖ క్రికెట్ స్టేడియంపై వైయస్ఆర్ పేరును తొలగించడాన్ని సహించం

మండిపడ్డ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

పీఎం పాలెంలోని క్రికెట్ స్టేడియం వద్ద వైసీపీ నిరసన

విశాలాంధ్ర బ్యూరో-పీఎం పాలెం : విశాఖపట్నంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించేందుకు చేస్తున్న కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని వైయస్ఆర్‌సీపీ విశాఖజిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. విశాఖపట్నం పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద వైయస్ఆర్ పేరును తొలగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్టేడియం వద్ద మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్ పేరును తొలగించాలన్న కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలను సాగనివ్వమని స్పష్టం చేశారు. మహానేత వైయస్ఆర్ ఆనవాళ్ళను తుడి చేయాలని సీఎం చంద్రబాబు అనుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు సీఎంగా పనిచేసిన వైయస్ రాజశేఖరరెడ్డి సేవలకు గుర్తుగా విశాఖపట్నం పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఆయన పేరును పెడుతూ 2009లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గత పదహారు సంవత్సరాలుగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగానే ఇక్కడ అనేక అంతర్జాతీయ, జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. స్టేడియంలో మాజీ సీఎం స్వర్గీయ వైయస్ఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ పదినెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడా వైయస్ఆర్ అనే పేరు లేకుండా చేయాలనే కుట్రతో దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. దానిలో భాగంగానే 2024 జూన్‌లో అధి కారంలోకి రాగానే ఎఎన్‌యులో ఉన్న వైయస్ఆర్ విగ్రహాన్ని తొలగించారు. బాపట్లలో వైయస్ఆర్ విగ్రహానికి నిప్పు పెట్టారు. సీతకొండ వద్ద ఆనాడు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చెసిన వ్యూపాయింట్‌కు వైయస్ఆర్ పేరు పెడితే దానిని ధ్వంసం చేశారు. రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్యశ్రీ పథకాలకు వైయస్ఆర్ పేరును తొలగించారు. ఇప్పుడు విశాఖ అంతర్జాతీయ స్టేడియంకు ఉన్న వైయస్ఆర్ పేరును కూడా తీసేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో ఆందోళనలు చేయకుండా సంయమనం పాటిస్తున్నాం. స్టేడియం వద్ద నిరసనలు తెలియచేస్తామని చెప్పడంతో వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు గృహనిర్బంధంలోకి తీసుకున్నారు. అర్థరాత్రి సమయాల్లో నేతల ఇళ్ళకు వెళ్ళి పోలీసులు హంగామా సృష్టించడం దారుణం.

ఏసీసీలో తిష్ట వేసిన టీడీపీ ఎంపీల వత్తిడితోనే...

స్టేడియంలో నూతనంగా నిర్మించిన ఆర్చ్, స్టేడియంకు చెందిన బోర్డులో వైయస్ఆర్ పేరు లేకుండా చేశారు. వైయస్ఆర్ పేరును ఎందుకు పెట్టలేదో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వివరణ ఇవ్వాలి. ప్రస్తుతం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లోని రెండు కీలక పదవుల్లో టీడీపీకి చెందిన ఎంపీలు ఉన్నందునే ఈ దుర్మార్గానికి ఒడిగట్టారా? బీసీసీఐ నిబంధనల ప్రకారం రాజకీయ పదవుల్లో ఉన్నవారు క్రికెట్ అసోసియేషన్‌లకు బాధ్యత వహించకూడదు. దానిని కూడా ఉల్లంఘించి, టీడీపీ ఎంపీలు ఎసిఎను కైవశం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వైయస్ఆర్ పేరును చూస్తేనే ఉలిక్కిపడుతోంది. వైయస్ రాజశేరరెడ్డి సీఎంగా పనిచేసిన సమయంలో విశాఖపట్నంను ఎంతో అభివృద్ధి చేశారు. బీఆర్‌టీఎస్ వ్యవస్థను అభివృద్ధి చేశారు. ఐటీహిల్స్, ఆరిలోవలో ఉన్న హెల్త్ సిటీ, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేశారు. బీహెచ్‌పీవి వంటి ప్లాంట్‌లను పరిరక్షించారు. షిప్‌యార్డ్‌కు అండగా నిలిచారు. విశాఖను ఆర్థిక కేపిటల్‌గా తీర్చిదిద్దారు. ఆయన కృషిని గుర్తించి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఈ ప్రాంతంలోని స్టేడియంకు వైయస్ రాజశేఖరరెడ్డి పేరు పెడితే ఇప్పుడు దానిని కూడా తొలగించేందుకు సిద్ధమయ్యారు. జగన్ సీఎంగా ఉన్నపుడు ఎన్టీఆర్ పేరును కొత్తగా కృష్ణాజిల్లా నుంచి ఏర్పాటైన జిల్లాకు పెట్టారు. నాలుగుసార్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడైనా ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకు పెట్టాలని ఆలోచన చేశారా? ఎన్టీఆర్ చావుకు కారకుడైన చంద్రబాబు ఆయన పేరుకు గౌరవం ఎలా ఇస్తారు? కనీసం ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కూడా ఏనాడు కోరుకోలేదు. వైయస్ జగన్ నేతృత్వంలో నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులను ఆడుదాం ఆంధ్రా పేరుతో నిర్వహించాం. నాలుగు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబు క్రీడలను ప్రోత్సహించిన పాపాన పోలేదు.

అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు

ప్రారంభించిన ఎంఈఓ

విశాలాంధ్ర-పెదగంట్యాడ : ప్రభుత్వ ఆదేశాల మేరకు నవచేతన ఆదర్శిలపై పెందుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నెల్లిమక్కు ప్రాథమిక పాఠశాలలో గురువారం అంగన్వాడీ టీచర్ల శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. మూడు రోజులు అనగా 20, 21,22 న జరుగు శిక్షణా తరగతులను మండల విద్యాశాఖ అధికారి కే.రమనాజీ ప్రారంభిస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని డి. నీలవేణి పర్యవేక్షణలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించిందని దీనిలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నపిల్లల మానసిక పరిపక్వతను గుర్తించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని కోరారు. ఉత్సాహబరిత వాతావరణంలో విద్యను బోధించడం వల్ల చిన్నపిల్లలు పాఠశాలకు అలవాడ పడతారని చెప్పారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న నూతన విద్యా విధానాన్ని పిల్లలు అలవాటు పడేలా తీర్చిదిద్దాలని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పెందుర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్లు డి సుజాత, ఏ లక్ష్మి మరియు పెదగంట్యాడ, ఇస్లాం పేట సెక్టార్ కు చెందిన 45 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నూకాంబికా అమ్మవారి మహోత్సవాల్లో డిప్యూటీ మేయర్ శ్రీధర్



విశాలాంధ్ర-గోపాలపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గం స్థానిక జివిఎంసి 53 వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ నూకాంబిక అమ్మవారి పండుగ మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రేటర్ విశాఖ నగర డిప్యూటీ జియ్యని శ్రీధర్ కు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భక్తులకు కమిటి సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో శ్రీధర్ అన్న ప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు మహిళలు పాల్గొన్నారు

గాయత్రి పాఠశాలలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

విశాలాంధ్ర-పెందుర్తి: జీవవైవిద్యం, పర్యావరణ సమతుల్యంలేని కారణంగా పిచ్చుకలు నానాటికి అంతరించిపోతున్నాయని వాటి పరిరక్షణ అందరి బాధ్యతగా పలువురు పర్యావరణవేత్తలు పేర్కొన్నారు. గురువారం బీచ్ రోడ్ లోని గాయత్రి విద్యా పరిషత్ ఎంఎల్బిటి పాఠశాల ప్రాంగణంలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నైజీరియా, నేపాల్, భారత్ లోని బీహార్ జార్కండ్ ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల సైన్స్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కే మధురవాణి మాట్లాడుతూ అంతరించిపోతున్న పిచ్చుకల పరిరక్షణకు పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. గూళ్ళ నిర్మాణం త్రాగునీరు ఏర్పాటుకు ప్రత్యేక సదుపాయాలు చేస్తున్నట్లు చెప్పారు. గీత విద్యా సంస్థకు చెందిన పలువురు సైన్స్ విభాగానికి చెందిన విదేశీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు తమఆసక్తిని కనబరిచారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పరిష్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతినిత్యం పక్షులకు మంచినీరు ఆహారం ఏర్పాటు చేయడానికి విద్యార్థులు ముందుకు వచ్చారు. పాఠశాల యాజమాన్య కార్యదర్శి ఆచార్య పి సోమరాజు, ఉపాధ్యక్షులు ఆచార్య డి దక్షిణామూర్తి, డివిఎస్ కామేశ్వరరావు, పిరాజు గణపతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

గుడి, బడి స్థలాలపై కబ్జాదారుల కన్ను...

-30 కోట్ల విలువైన స్థలాన్ని కొట్టేయడానికి వైకాపా నాయకుడి ప్రయత్నం -గ్రామస్తుల ఆందోళనలు...

- గుడిని ధ్వంసం చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలంలో సొంత్యాం గ్రామంలో చాలా సంవత్సరాల తరబడి ఉన్న గుడి బడి స్థలాన్ని స్వాధీనం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. రోడ్డుకి ఆనుకొని ఉండటంతో ఎలాగైనా సొంతం చేసుకోవాలని అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఎవరూ లేని సమయంలో జెసిబి తో అమ్మవారి గుడిని, పలు వస్తువులను ధ్వంసం చేశారు. సొంట్యాం గ్రామంలో గత 105 సంవత్సరాలనుండి ప్రభుత్వ స్కూల్ నడపబడుతున్నది. అదే ప్రాంగణంలో ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న స్థలంలో సాయిబాబా దేవాలయం, స్కూల్ త్రాగునీటి బోరు, వర్షపాత సూచిక, పాలకేంద్రం, స్కూల్ గ్రౌండ్, బిసి కాలనీకీ వెళ్లే రోడ్డు, గొంతినవానిపాలెం, ప్రసాదువానిపాలెం గ్రామాలకు వెళ్లే రోడ్డు, రెయిన్ గ్యేజ్ గత 50 సంవత్సరాలనుండి ఉన్నాయి. కానీ సొంట్యాం గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకుడు రౌడీషీటర్ బొద్దపు శ్రీనివాస్ అను వ్యక్తి సుమారు 3 కోట్లు విలువైన స్థలం పై కన్ను వేశాడు. అక్రమంగా కబ్జా చేసి తన స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇది జిరాయితీ భూమి అని చెప్పి 5 గురు వ్యక్తులతో అక్రమ జిపిఏ రిజిస్ట్రేషన్ బినామీ పేరుతో చేయించుకొని అక్రమంగా భూమిని కొట్టేయడానికి చూస్తున్నాడు. చాలా ఏళ్లుగా బడిగుడి తో పాటు మంచినీటి బోరు రైన్ గేజ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉన్న స్థలాన్ని 2017 లో బినామీల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి ప్రస్తుతం స్థలం నాది అంటూ చదును చేయడానికి ప్రయత్నిస్తున్న గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడైన బొద్దపు శ్రీను ఇలా చేయడం తగదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించిన నాయకుడే గ్రామ ప్రజలకు ఉపయోగపడే స్థలాన్ని కాజేయాలని చూస్తున్నాడని గ్రామ ప్రజలు వాపోతున్నారు. 100 సంవత్సరాలుగా ఉన్న ఈ స్థలంలో ప్రజా ఉపయోగకరమైన బడి గుడి తో పాటు పలు కార్యక్ర మాలు ఉపయోగించే స్థలంపై కన్ను పడితే సహించబోమని ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు. అధికారులు పరిశీలించి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తులను కాపాడి మాకు తగిన న్యాయం చేస్తాయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మూర్తి, బొద్దాపు గోవింద్ గ కోటేశ్వరరావు, సియాద్రి సత్యనారాయణ, లంక రాంబాబు, లోకి రెడ్డి అచ్చిబాబు ,కోరుకొండ వెంకట్రావు, ప్రసాదు ,కోరుకొండ నారాయణమ్మ, బల్లంకి లక్ష్మి తదితరులు పాల్గొని పెద్దద ఎత్తు నిరసన ద్వారా తెలియజేశారు.

చట్టాల పట్ల అవగాహన అవసరం

విశాలాంధ్ర-పెదగంట్యాడ: మహిళల రక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్. కవిత అన్నారు. గురువారం గాజువాక మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో గంగవరం జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళల బాలికల రక్షణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా ఫోక్సకో చట్టంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలపై అరాచకాలు, బలవ వేధింపులు, దాడులు,హత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ పరిస్థితులు, సామాజిక సమస్యలపై అవగాహన లోపం ఇలా ఎన్నో కారణాల వలన మహిళలు, ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అరాచక శక్తుల ఆట కట్టించడంలో చట్టాలు కఠినంగా అమలు చేయడంలో ప్రభుత్వంతోపాటు కోర్టులు, పోలీసువ్యవస్థ ముందుకు సాగాలని అన్నారు. నేడు సమాజంలో సివిల్ మరియు క్రిమినల్ కేసులో ఎక్కువ అవుతున్నాయని చుట్టాలుగా మార్చుకుంటున్నారని అన్నారు. పాఠశాల స్థాయి నుండి చట్టంలపై అవగాహన విద్యార్థులకు కల్పించాలని అన్నారు. పెదగంట్యాడ మండల విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ ఇతర సంస్థలు ముందుకు వచ్చి సమాజంలో చోటు చేసుకుంటున్నా అనేక సంఘటన పై ప్రజలలో మార్పులు తీసుకురావటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. మాలతి, ఉపాధ్యాయులు పి. రాజారావు, సోషల్ వర్కర్ వి. వినోద్ బాబు, గంగవరం సచివాలయ మహిళా పోలీసు అరుణ, శిరీష పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

టు, తేదీ: 20-03-2025

1. శ్రీమతి దారా నాగ రవలి భర్త లేటు లాలం శివసాయి ప్రసాద్ 2. లాలం షాత్విక్, మైనర్, న్యాచురల్ గార్డియన్, అతని తల్లి శ్రీమతి దారా నాగ రవలి, 3. శ్రీమతి లాలం పార్వతి 4. లాలం శివసాయి ప్రసాద్ (మరణించారు) ఆర్/ఓ. డోర్ నం:6-11, తంగేడు, కోతౌరట్ల, విశాఖపట్నం జిల్లా, ఏపి-531085.

విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం

రిఫరెన్స్: రుణ ఖాతా నం. AP/VKP/NRPT/A000000011

డియర్ మేడమ్(లు)/ సర్(లు),

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ఫ్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనేది) అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:- 1.సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద పొందుపరచిన నిబంధనల కింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించి **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** ద్వారా **తేదీ: 03-12-2024**న **రోజువారీ వార్తాపత్రికలు అంటే 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ & విశాలాంధ్ర'**లో ప్రచురించబడిన... **28-11-2024** న జారీ చేసిన స్వాధీనత నోటీసును మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసు ను దయచేసి చదువగలరు.

2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.9,00,000/- (తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు. సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ: **05-04-2025** మరియు **వేలం తేదీ: 07-04-2025.** వేలం నోటీసు కూడా తేదీ:**21-03-2025**న రెండు రోజువారీ వార్తాపత్రికలలో అంటే వరుసగా 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ & విశాలాంధ్ర'లో ప్రచురించబడుతున్నది. 3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం **13-03-2025 నాటికి రూ. 10,50,327/-(పది లక్షల యాభైవేల మూడు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన 15 రోజులలోపు చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :

కోతౌరట్ల ఎస్ఆర్ఓ. పరిధులు, కోతౌరట్ల మండలం, పాత తంగేడు గ్రామం యొక్క వార్డ్ నెం.2, సర్వే నం.130-9, గ్రామకంఠం కింద ఉన్నది, అసెస్మెంట్ నం.54, 506 చదరపు అడుగుల్లో నిర్మించినది, డోర్ నం.1-54 ఆధారంగా ఉన్న ఆర్‌సిసి పైకప్పు ఇల్లుతో కలిపి 160.59 చదరపు గజాలు లేదా 148.694 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలత భూమి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: రూతల కొండబాబు పునాది, పడమర: రూతల సత్యావతి ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, ఉత్తరం: తానారి సత్తిబాబు ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ సిమెంటు రోడ్డు.

మీ విశ్వాసపాత్రుడు,(అధీకృత అధికారి)
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

పేదల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదు : సిపిఎం

విశాలాంధ్ర -కొమ్మాది: సుమారు 30 సంవత్సరాలుగా నివాసముంటున్న, దళితులు, పేదల పట్ల అధికారులకు, ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యంగా ఉండడం సరైనది కాదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ కే ఎస్ వి కుమార్ అన్నారు. సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గురువారం కొమ్మాది, దేవిమెట్ట ధరి ఎస్ సి కాలని లో ప్రజలవద్దకు సిపిఎం బృందం వెళ్ళింది.అనంతరం జరిగిన సమావేశం లో కుమార్ మాట్లాడుతూ కొమ్మాది ఎస్ సి కాలని దేవిమెట్ట రహదారిలో పాకల వేసుకుని గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న ప్రజలకు కనీస సదుపాయాలు లేవని తెలియ చేసారు.కనీసం మరుగు దొడ్లు లేక మహిళలు చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇంత అన్యాయం ఎక్కడ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం స్థానిక నాయకులు డి అప్పలరాజు మాట్లాడుతూ గతంలో ఇంటి పట్టాలు ఇచ్చి,కనీసం రేకుల సెడ్డులు నిర్మించు కోవడానికి అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. రెవిన్యూ వారు వచ్చి,క్రమపద్ధతిలో ఇళ్ళు కట్టు కొనుటకు,సర్వే చేసి వెళ్లారని, కానీ ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదనారు.ఇళ్ళు నిర్మించుకోవడాని అవకాశం ఇవ్వలేదని తెలియ చేసారు.ఇళ్ళు బాగు చేసుకోవడానికి కమ్మలు దొరకక తీవ్ర అవస్తలు పడుతున్నారని అన్నారు.వీది దీపాలు వెలగ పాములు,ఇతర విష ప్రాణులతో నిత్యం భయపడుతూ జీవిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ఈ ప్రాంతంలో పట్టాలు ఇచ్చి,అన్ని స్వోకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ పైడితల్లి,ఎస్ పోలరాజు,కే పుష్ప,ఎస్ బంగారి,చిన్న,ఎస్ పైడమ్మ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు 21వ శతాబ్దపు నైపుణ్యాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పెందుర్తి: ప్రతి విద్యార్థి 21వ శతాబ్దపు నైపు ణ్యాలు అలవర్చు కోవాలని, జీవితంలో ఎటువంటి విపత్తునై నా జీవన నైపుణ్యాలతో ఎదుర్కో వాలని పెందుర్తి మండలం, నరవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. ప్రసాద్ ఉద్బోధించారు. ఫిబ్రవరి నెలలో పాఠశాల విద్యార్థులు పది రోజులపాటు వికసించే పుష్పాలు ప్రాజెక్టు ద్వారా జీవన నైపుణ్యాలు, స్మార్ట్ స్కిల్స్‌పై శిక్షణ తీసుకున్నారు. నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'నంన్హీ కలి' ప్రాజెక్టు ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వారికి ప్రశంసా పత్రాలు, వాటర్ బాటిల్స్ తో పాటు ప్రతిభ కనబరిచిన వారికి మేమెంటోలు, బ్యాగ్స్ ప్రధాన కార్యక్రమం గురువారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న ప్రతి విద్యార్థి ఒక శక్తి అని, అది శారీరక బలంతోనే కాకుండా మేధస్సుతో కూడా నిరూపించవలసిన అవసరం ఉందని, అటువంటి లక్షణాలు విద్యార్థులు పెంపొందించుకోవాలని అన్నారు. నాంది ఫౌండేషన్ అందించిన బహుమతులను ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ ప్రతినిధి జీవీవీ పద్మావతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనధికార ఫ్లోర్ వేసి సున్నం కొట్టేశారు....

విశాలాంధ్ర-పీఎం పాలెం : జోన్ 2 పరిధిలో విశాలాక్షి నగర్ లో ఓ భారీ అపార్ట్మెంట్ లో అనధికార అంతస్తు అక్రమంగా నిర్మించి ఆపై సున్నం కొట్టి భారీగా ముడుపులు అప్పగించి సొమ్ము చేసుకున్న బిల్డర్ వైఖరిపై స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి భారీ భవంతులు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. విశాలక్ష్మీ నగర్ లో భారీగా అక్రమ అనధికార అంతస్తులు అపార్ట్మెంట్లపైనే నిర్మిస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా ముడుపులు తీసుకుని వదిలేయడంపై స్థానిక నివాస అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున మండిపడుతున్నారు. స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1086/0248/బి /జెడ్ 2/వి ఏ ఆర్ /2024 నెంబర్ గల ప్లాన్ లో ఐదో ఫ్లోర్ అనధికారికంగా నిర్మించారు. ఫిర్యాదులు అందితే నోటీసులతో సరిపెట్టేసి వదిలేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల వైఖరిపై స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా రాష్ట్ర టీడ్కో కార్పొరేషన్ చైర్మన్ వేములపాటి పుట్టిన రోజు కార్యక్రమం

విశాలాంధ్ర-సాగర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడ్కో కార్పొరేషన్ చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ పుట్టిన రోజు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎనిమిదవ పరిధిలో జనసేన పార్టీ కార్యాలయంలో ఇంచార్జి సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్ నేతృత్వంలో జనసేన పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయం ఎండాడలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికుల కొలహలల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను అందరిని పరిచయం చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం పోర్షన్ మేళా

విశాలాంధ్ర- పద్మనాభం: ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఐటీసీ వారి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం పోర్షన్ మేళ కార్యక్రమం బి ఆర్ తాళ్లవలస జడ్పీహెచ్ హైస్కూల్లో గురువారం జరిగింది. అందులో భాగంగా సూక్ష్మ పౌష్టిక ఆహారం గురించి అవగాహన సదస్సు, ఐదు రకముల స్టాల్స్ ఏర్పాటుచేసి విద్యార్థులకు అయోడిన్ ఆహారపు అలవాట్లు కోసం అవగాహన కల్పించారు. వాళ్లతో వివిధ రకాల కార్యక్రమాలు గేమ్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ జి డి స్టాఫ్ డిసి సాయి కృష్ణ, ఓడబ్ల్యూఎస్ టీచర్స్, స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమిలి-దొరతోట రోడ్డు వెడల్పును నిలుపుదల చేయాలి

పేదలు రోడ్డున పడతారు...

పెద్దఎత్తున గ్రామస్తుల ఆందోళన....

బాధితులకు అండగా సిపిఎం

విశాలాంధ్ర-అనందపురం: వేములవలస క్రాస్ రోడ్డు నుండి భీమునిపట్నం వరకు రోడ్డు వెడల్పు నిలుపుదల కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు రైతులు గురువారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బొడ్డపాలెం కూడలిలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో సిపిఎం పార్టీ భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ ఎస్ మూర్తి పాల్గొని రోడ్డు వెడల్పు లో ఇల్లు షాపులు కోల్పోయిన బాధితులకు మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్మెంట్ మాస్టర్‌ప్లాన్ లో భాగంగా ఇటీవల అడ్డరోడ్డు నుండి గొల్లలపాలెం వరకు 200 అడుగులు రోడ్డు వెడల్పు చేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది! 3 3 2025 పబ్లిక్ నోటీసులు కూడా ఇచ్చి ఉన్నారు. గతంలో 100 అడుగులు మాత్రమే ప్రతిపాదనలో ఉన్న ప్రస్తుతం 200 అడుగులు రోడ్డు వెడల్పు చేయడానికి నోటీసులు ఇచ్చి ఉన్నారు దీని ఫలితంగా అనేక కుటుంబాలు వీధిన పడే అవకాశాలు ఉన్నాయి. 200 అడుగుల రోడ్డు వెడల్పు అవసరం లేదని స్థానిక ప్రజలు రైతులు కోరుతున్నారు! అంతేకాకుండా గతంలో వీఎంఆర్డిఏ రోడ్డు అభివృద్ధి చేస్తామని ఎట్టి పరిస్థితుల్లో వెడల్పు ఉండదని హామీ ఇచ్చి ఉన్నారు. వేములవలస అడ్డు రోడ్డు నుండి బొడ్డపాలెం గొల్లలపేట మన్యాలపేట తదితర రోడ్డు ఇరువైపులా సుమారుగా 500 కుటుంబాలు 40 సంవత్సరాల నుండి చిన్న చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ రోడ్డు వెడల్పు అయితే వాళ్లందరూ రోడ్డును పడతారన్నారు. గతంలో ప్రకటించిన మాదిరిగా 100 అడుగులు లోపు వెడల్పు ఉండాలని ప్రజలు రైతులు కోరుతున్నారు. రోడ్డు వెడల్పును నిలుపుదల చేయాలని కోరుతూ బాధితులు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఆందోళన కార్యక్రమానికి సిపిఎం పార్టీ మద్దతు తెలియజేసింది! సిపిఎం పార్టీ 78 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ గంగారావు సిపిఎం పార్టీ జోన్ కార్యదర ఆర్ఎస్ఎన్ మూర్తి జోన్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడు రోడ్డు బాధితులకు మద్దతు తెలియజేసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బాధితులు బి శ్రీదేవి, రవితేజ ప్రసాదు జగన్ రెడ్డి ,వెంకట్రావు, వీరన్న, జి.రమణి, రమణ, కే నర్సిమ్మ ,సిహెచ్ అమ్మాజీ ,తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.

ప్రపంచ పిచ్చుకలు, కప్పల దినోత్సవం

విశాలాంధ్ర-తగరపువలస : ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,500 రకాల కప్పలు ఉన్నాయని అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోనూ కప్పలు కనిపిస్తాయని ప్రతి సంవత్సరం మార్చి 20 న ప్రపంచ కప్పల దినోత్సవం జరుపుకుంటారని స్థానిక బంగ్లామెట్ట ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు తెలియజేశారు. ఇది ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న కప్ప జాతుల దుస్థితిపై అవగాహన పెంచడానికి 2009లో రూపొందించబడిందని కప్పలతో సహా అన్ని ఉభయచరాలు ప్రపంచ పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలని పర్యావరణ ఆరోగ్యానికి సూచికలుగా మరియు మానవ ఆరోగ్యానికి దోహదపడతాయని వాటిలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ ప్రస్తుతం అంతరించిపోయే ప్రమాదం లో ఉన్నాయని తెలిపారు. గ్రామీణ జీవనంలో పొలాల్లోని గింజలు తింటూ, ఇళ్ళ చూర్లలో గూళ్ళు కట్టుకుని పిచ్చుకలు ఉంటూ సాంకేతిక అభివృద్ధిలో భాగంగా పెరిగిన కాలుష్యం, చరవాణుల వాడకంలో భాగంగా పెరిగిన వికిరణతా పిచ్చుకల మనుగడకు ముప్పు వాటిల్లడానికి ప్రధాన కారణాలని అప్పలరాజు తెలియజేశారు. ప్రస్తుతం పిచ్చుకలను కాపాడుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పిచ్చుకలను సంరక్షించుటకు ప్రజలకు ప్రోత్సహించడానికి ఎన్.ఎఫ్.ఎస్ సంస్థ మొదటిసారి పిచ్చుకల పురస్కారాలను గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో మార్చి 20, 2011న ప్రారంభించిందని తెలిపారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారని పిచ్చుకలూ, జనావాసాల్లో ఎక్కువగా కనిపించే ఇతర పక్షుల గురించీ, వాటి మనుగడకు వాటిల్లుతున్న ముప్పు గురించి జనాల్లో అవగాహన పెంచడం ఆశయమని ఈ దినోత్సవాన్ని భారతదేశానికి చెందిన "నెయ్చర్ ఫరెవర్ సొసైయటి", ఫ్రాన్స్‌కు చెందిన "ఈకో-సిస్ ఎక్షన్ ఫౌన్డెయ్షన్"లు మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రారంభిం చాయని తెలిపారు. చాత్రోపాధ్యాయురాలు జోత్స్న అంతరించి పోతున్న పిచ్చుకలు, కప్పల గురించి విద్యార్థులచే నాటకీకరణ చేయించారు.

రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి సమతుల్య పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఋతువులు మారుతున్న వేళ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి ఉత్తమ ఆకృతిలో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం అని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణ స్వామి అన్నారు. రోజువారీ భోజనంలో బాదం, కాలానుగుణ పండ్లు కూరగాయలు వంటి సహజ ఆహారాలను చేర్చుకోవడం వల్ల మీ శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన పోషకాలు లభిస్తాయన్నారు. సీజనల్ ఫ్లూ మరియు అనారోగ్యాల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడే నాలుగు శక్తివంతమైన రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలు గురించి చూస్తే బాదం ముఖ్యమైనది అన్నారు. బాదం రోగనిరోధక పనితీరుకు కీలకమైన విటమిన్ ఈ, జింక్, ఫోలేట్ మరియు ఇనుముతో సహా 15 ముఖ్యమైన పోషకాల సహజ మూలం అన్నారు.

మెరుగైన సదుపాయంతో ఎంజీ కామెట్ ఈవీ 2025

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశపు స్ట్రీట్ స్మార్ట్ కార్ స్టైల్ రూపాన్ని మెరుగుపరుస్తూ, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా కామెట్ ఈవీ 2025 ని పరిచయం చేసింది. ఆకర్షణీయమైన రూ. 4.99 లక్షల ప్రారంభ ధరతో (2.5/కిమీకి బ్యాటరీ ఒక సర్వీస్ గా) ఈ కారు మెరుగుపరచబడిన సౌకర్యం మరియు ఆధునిక టెక్ ఫీచర్లతో ఆధునిక డిజైన్ ను కలిగి ఉంది. టెక్నాలజీ మరియు నగరంలో ప్రయాణించాలని కోరుకునే కారు బయ్యర్లు తమకు దగ్గరలో ఉన్న ఎంజీ డీలర్ షిప్ ను సందర్శించి కొత్త కామెట్ ఈవీ 2025 ను మరియు ఇటీవల విడుదలైన కామెట్ బ్లాక్ స్టోర్మ్ ను బుక్ చేయవచ్చు అని ఎం జి మోటార్స్ ప్రతినిధి చెప్పారు. ది ఎంజీ కామెట్ ఈవీ 2025 అయిదు విలక్షణమైన వేరియెంట్స్ ఎగ్జిక్యూటివ్, ఎక్సైట్, ఎక్సైట్ ఫాస్ట్ ఛార్జ్, ఎక్స్‌క్లూజివ్, మరియు ఎక్స్ క్లూజివ్ ఫాస్ట్ ఛార్జ్ లలో లభిస్తోందన్నారు.

ఏఐ ఆధారిత టీవీలపై డీల్‌లను ప్రకటించిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ , గుడి పడ్వా ఉగాదిని వేడుక జరుపుకోవడానికి తమ ప్రత్యేకమైన ఫెస్టివ్ క్యాంపెయిన్‌ను ప్రీమియం ఏఐ పెద్ద స్క్రీన్ టీవీలపై ప్రారంభించింది. ఈ టీవీలలో నియో క్యూ ఎల్ఈడి 8కే, నియో క్యూ ఎల్ఈడీ 4కే ఓ ఎల్ ఈ డి, మరియు క్రిస్టల్ 4కే యూ హెచ్ డీ టీవీ మోడళ్లు ఉన్నాయి. మార్చి 5 నుండి మార్చి 31, 2025 వరకు జరిగే ఈ ప్రచారం వినియోగదారులకు వారి గృహ వినోద అనుభవాన్ని ఆధునీకరించటానికి సాటి లేని ఆఫర్‌లను అందిస్తుంది. గృహ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్తూ , సామ్‌సంగ్ యొక్క ప్రీమియం శ్రేణి టీవీలు ఏఐ -ఆధారిత చిత్ర నాణ్యత, లీనమయ్యే ధ్వని మరియు సొగసైన డిజైన్‌లను అందిస్తాయి. వినియోగదారులు ఎంపిక చేసిన కొనుగోళ్లపై రూ. 2,04,990 వరకు విలువైన ఉచిత టీవీని లేదా రూ. 90,990 వరకు విలువైన ఉచిత సౌండ్‌బార్‌ను కూడా పొందవచ్చు.

ఏబీడీ ప్రధాన బ్రాండ్ ఎఫ్‌వై 24 25 లో గణనీయమైన అమ్మకాలు

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారతదేశంలో 3వ అతిపెద్ద స్పిరిట్స్ కంపెనీ ఐసీఓఎన్ఐక్యూ వైట్ ఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అయిన అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఏబిడి), ఆర్థిక సంవత్సరములో ఇంకా మూడు వారాలు మిగిలి ఉండగా తన ప్రధాన బ్రాండ్ ఎఫ్?వై24 25 లో 50 లక్షల లేదా 5 మిలియన్ల కేసుల అమ్మకాలను దాటి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్స్‌లో ఒకటిగా తన స్థానాన్ని బలపరచుకుందనిఅలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ చీఫ్ ఇన్నొవేషన్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్ బిక్రం బసు అన్నారు. సెప్టెంబరు 2023 లో తన ప్రారంభము నుండి ఐసీఓఎన్ఐక్యూ వైట్ విస్కీ తన సమకాలీన ఉత్పత్తి డిజైన్ ధృఢమైన వినియోగదారు డిమాండ్ ఆధారంగా ప్రెస్టీజ్ %ఽ% అబౌ విభాగములో వేగాన్ని పుంజుకుందన్నారు.

సునీత బృందం భూమికి చేరిక, విజ్ఞాన శాస్త్ర విజయం

పీసీసీ ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు.

వ్యామగాములు ఆధునిక వైతాళికులుగా ప్రశంసలు

విశాలాంధ్ర-పెందుర్తి:అనుకోని పరిస్థితులల్లో అంతరిక్షంలో చిక్కుకు పోయిన సునీత విలియమ్స్ తో పోటు సహచర వ్యోమగామి బంచ్ విల్మర్ క్షేమంగా భూమికి తిరిగి రావడం విజ్ఞాన శాస్త్రం సాదించిన మరో గొప్ప విజయమని పిసిసి ప్రధాన కార్యదర్శి ఓ బి సి డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ మూల వెంకటరావు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంతరిక్షంలో ఉండి పోయిన తొమ్మిది నెలల కాలంలో వారు దిగులుతో కూర్చుండి పోకుండా, భావితరాలకు ఉపయోగ పడే ఎన్నో ప్రయోగాలను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. 62 గంటలకు పైగా స్పేషి వాక్ చేసి ఆ ఘనత సాదించిన తొలి మహిళగా సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించారన్నారు. తమను తిరిగి భూమికి తీసుకు రావడానికి భూమి మీద ఉన్న సహచరులు చేస్తున్న ప్రయత్నాల పట్ల, విజ్ఞాన శాస్త్రం పట్ల వారికున్న తిరుగు లేని నమ్మకమే దీనికి కారణమని పేర్కొన్నారు. విజ్ఞానశాస్త్రం దానిని మరింత ముందుకు తీసుకెళ్ళి భావి తరాలకు అందించే క్రమంలో ఎదురైన ఆటంకాన్ని సునీత, విల్మా, ఇతర శాస్త్ర వేత్తల సహకరంతో సమర్థంగా ఎదుర్కొన్నారని వెల్లడించారు. భూమి గుండ్రంగా ఉందన్న వాస్తవాన్ని చెప్పినందుకు గెలీలియో అనుభవించిన శిక్ష వ్యాధుల నివారణ పరిశోధనల్లో భాగంగా తన శరీరాన్ని ప్రయోగశాలగా మార్చిన లూయీ పాశ్చర్ తెగువ నుండి నిన్న మొన్నటి కరోనా సంక్షోభం నివారణ పోరు వరకు మానవాళి పురోగమనంలో సమిధలుగా మారిన విజ్ఞాన శాస్త్ర యోదులను ఎందరనే చెప్పగలం అని పేర్కొన్నారు. సుదీర్ఘ ప్రయాణంలో మానవాళి అధిగమించిన మైలు రాళ్ళను ఎన్నని రెక్కపెట్టగలం. విజ్ఞాన తృష్ణ నిజంగా ఉన్నవారు. ముందుకు వచ్చి ఎన్ని వైవిద్యాలు ప్రదర్శిస్తున్నారన్నారు. సునీత విలియమ్స్, బిజ్ విల్మర్ ను ఆధునిక వైతాళికులుగా అభివర్ణిస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున వారికి వందనాలు సమర్పిస్తున్నట్లు మూల వెంకటరావు పేర్కొన్నారు.

90వ వార్డులో మౌలిక వసతులకు పెద్ద పీట..

విశాలాంధ్ర-గోపాలపట్నం : విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 90వ వార్డ్ లో లక్ష్మీ నగర్ ఎఫ్ బ్లాక్ వాసుల ఎన్నో యేళ్ళుగా సరైన రోడ్డు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నా గత ప్రభుత్వం లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల నిధులు మంజూరు చేసినా పనులు జరగక ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొండవాలు ప్రాంతాల్లో పలు సమస్యలను 90వ వార్డ్ కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా స్పందించిన కార్పొరేటర్ పశ్చిమ నియోకవర్గ శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు 49.25లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి కాలువలు, సిమెంట్ రోడ్లు కు బొమ్మిడి రమణ బూత్ నంబర్ 4 లో అప్పలరాజు బడ్డీ వద్ద శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో , జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకట లక్ష్మీ,వార్డ్ ఇంచార్జీ బాబీ , జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సోమేష్, టిడిపి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడి రాజు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం , వెంకట లక్ష్మీ , జ్యోతి ,శ్రీను ,పట్నాయక్ , పోతల సతీష్ , సన్నీ , రామకృష్ణ , గట్ట రమణ , బవరాజు సతీష్, సత్యం ,అప్పారావు,ఉషారాణి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం కార్యదర్శిగా మాధవరావు

విశాలాంధ్ర పద్మనాభం: డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాల విశాఖపట్నంలో ఆదివారం జరిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం ఎన్నికలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం, విశాఖపట్నం కార్యదర్శిగా బూరాడ మాధవరావు ఎన్నికయ్యారు. ఈయన ప్రభుత్వ జూనియర్ కళాశాల భీమునిపట్నంలో రసాయన శాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు యొక్క సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని అధికారులు మరియు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, ఇంటర్మీడియట్ వ్యవస్థలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. మాధవరావు గారి ఎన్నిక పట్ల, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి రాంప్రసాద్ మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

డైట్ కాలేజ్ అని సందర్శించిన డైరెక్టర్ దేవానంద రెడ్డి

విశాలాంధ్ర-భీమిలి: ప్రభుత్వ డైట్ కాలేజి ను గురువారం రాష్ట్ర కస్తూర్బా గాంధీ విద్యాలయాల డైరెక్టర్ డీ దేవానంద్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవానంద్ రెడ్డి మట్లాడుతూ భావి ఉపాధ్యాయులుగా రాణిం చేలా శిక్షణ లో పటిష్ఠమైన పునాదులు వేసుకోవాలని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను కలుసుకుని, వారికి మద్దతు అందించారు. అలాగే, 9వ తరగతి విద్యార్థినులకు అందించే ముందుచూపు తరగతుల నిర్వహణను సమీక్షించారు. 7వ తరగతి విద్యార్థినులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాల్లో డిక్టేషన్ టెస్ట్ నిర్వహించి, పరీక్ష పత్రాలను స్వయంగా పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. తరువాత, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.

3వ జోన్ పరిధిలో మార్కెట్ల ఆశీల వసూళ్లకు బహిరంగ వేలం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలోని 2025-26 సంవత్సరం గాను పార్కింగ్ రుసుము వసూలు చేయుటకు నేడు బహిరంగ వేలం నిర్వహించబడునని 3వ జోన్ జోనల్ కమిషనర్ శివప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మార్చి 20, 2025 (గురువారం) తేదీన వారపు సంతలు, పార్కింగ్ రుసుములు వసూలు చేయుటకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని, అయినప్పటికీ ఇంకా పలు మార్కెట్లు, లుంబిని పార్క్ ప్రవేశ రుసుము, పార్కింగ్ రుసుము వసూలు చేయుటకు గాను వేలంకు సంబంధించి పాటదారులు ఎవరు పాల్గొనందున తిరిగి నేడు అనగా తేదీ మార్చి 21 (శుక్రవారం) ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల పాటదారులు 3వ జోన్ (ఆశీలుమెట్ట) జోనల్ కార్యాలయంలోని జరుగు బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు.

విశాఖ జిల్లా నోడల్ అధికారిగా భాగ్యలక్ష్మి నియామకం

విశాలాంధ్ర-మల్కాపురం: విశాఖ జిల్లా నోడల్ అధికారిగా ఇపిఎస్ భాగ్యలక్ష్మిని నియమిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. భాగ్యలక్ష్మి ఇంతకు ముందు ఎయిడ్స్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్‌గా, రెడ్‌రిబ్బన్ క్లబ్స్ జిల్లా కో-ఆర్డినేటర్ గా, జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారిగా జిల్లా స్థాయిలో పలు పదవులను నిర్వహించడం తెలిసిందే. ప్రస్తుతం జిల్లా నోడల్ అధికారిగా ఆమె పలు సేవా కార్యక్రమాలలో యువతను, ఉన్నత విద్యాసంస్థలను భాగస్వామ్యం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈమెను ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్, ఇతర జిల్లాల నోడల్ అధికారులు, సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, పత్రికా ప్రతినిధులు అభినందించారు.

బెహరాలో కొలువుల జాతర

విశాలాంధ్ర-పెందుర్తి: మండలంలోని నరవ బెహర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ దూసుకుపోతున్నారు. నాలుగు నెలల్లో స్టార్షాప్, లీలమయి హోండా, రాయల్ ఎన్ఫీల్డ్, డిఎస్ కనెక్టర్స్, రనే, మెగల్ టెక్, ఎలైట్ సాఫ్టెక్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చివరి సంవత్సరం చదువుతున్న 102 మంది విద్యార్థులు అలాగే పెందుర్తి గవర్నమెంట్ ప్రభుత్వ పాలిటెక్నిక్, పార్వతీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 63 మంది విద్యార్థులు కూడా ప్రాంగణ నియామకాల్లో 2.28 లక్షల వార్షిక వేతనాలతో ఎంపికయ్యారని బెహరా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులను బెహర విద్యాసంస్థల సెక్రటరి డాక్టర్ బెహర చైతన్య విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నియామకాల్లో పలు సంస్థల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జన్ దన్ ఖాతాలతో ప్రజల వద్దకు కెనరా బ్యాంక్ సేవలు

విశాలాంధ్ర అనంతపురం : మండలం లో తర్లువాడ లో ప్రధానమంత్రి జన్ దన్ యోజన బిజేపి మండల శాఖ ఆధ్వర్యంలో పీఎం జన్ దన్ యోజన ఖాతాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలపార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ,బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు కెనరా బ్యాంక్ మేనేజర్ దాసరి శరత్ చంద్ర, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాలు ద్వారా ఎంతో ఉపయోగముందని ఏటీఎం ద్వారా 2 లక్షల రూపాయలు భీమా సదుపాయం ఉందని,ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన,బీమా చేసుకోవడం వల్ల ఎంతోమంది నిరుపేద కుటుంబాలు లబ్ది పొందుతాయని,గతంలో ఈ బీమా వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు,ఉపయోగపడిందని ప్రతి సంవత్సరం బ్యాంక్ ఎకౌంటు ఉపయోగించడం వల్ల,భీమా సదుపాయం ఉంటుందని,(గామ ప్రజలు అందరూ కెనరా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని ఈ కేంద్ర ప్రభుత్వం నిధులు ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అవుతున్నాయని కూటమి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:- మండల కూటమి నాయకులు మజ్జి రమేష్ నాయుడు,టి.అప్పారావు, పిల్లా సూర్య నారాయణ డి.పి.జే.ఎస్.వెంకట రత్నం, డి.సుధాకర్ వర్మ,పోతిన జీవన్ సంతోష్,పాండ్రంగి గోవింద, అక్రమాని ఆది బాబు,బాలి త్రినాధ్ నిమ్మకాయల అప్పలరాజు బిజేపి కార్యకర్తలు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.